హైడ్రా 9000113667కు సమాచారమివ్వండి

చెరువులో మట్టి పోస్తుండగా వాహనాన్ని సీజ్ చేసిన హైడ్రా అధికారులు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 11(నమస్తే తెలంగాణ): చెరువుల్లో మట్టి పోస్తున్న వారి సమాచారాన్ని తెలియజేయాలని హైడ్రా కోరింది. ఇందు కోసం ప్రత్యేకంగా 9000113667 ఫోన్ నంబర్‌ను కేటాయించింది.అలాగే చెరువులో మట్టి పోస్తున్న లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, మట్టిని నింపుతున్న జేసీబీల వీడియోలను కూడా పంపించాలని కోరింది. కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో పాటు కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలతో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చింది. రాత్రిపగలూ నిఘాపెట్టి నెలరోజుల్లో 31 లారీలను పట్టుకుని సంబంధిత వ్యక్తులపై హైడ్రా కేసులు పెట్టిందని కమిషనర్ రంగనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో లారీ ఓనర్లతో పాటు నిర్మాణ సంస్థలకు చెందినవారు కూడా ఉన్నారు. ఈ నిఘాను తీవ్రతరం చేసి చెరువుల్లో మట్టి నింపుతున్న వాహనదారులతో పాటు మట్టి తరలించే కాంట్రాక్టర్లు, నిర్మాణ సంస్థలపైనా కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు రంగనాథ్ తెలిపారు. జవహర్‌నగర్‌లో కూల్చివేతలు చేపట్టింది హైడ్రా కాదని, ఎక్కడ కూల్చివేతలు జరిగినా వాటిని మొత్తం హైడ్రాకు ఆపాదించి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

సమ్మెను ఎవరూ అడ్డుకోలేరు..

ఆర్టీసీ జాక్ నాయకులు థామస్ రెడ్డి

సిటీబ్యూరో, ఫిబ్రవరి 11(నమస్తే తెలంగాణ) : టీజీ ఆర్టీసీ సమ్మెను అడ్డుకోవడం ఎవరి తరం కాదని ఆర్టీసీ జేఏసీ నాయకులు థామస్ రెడ్డి తేల్చి చెప్పారు. ఎమ్మెల్సీ కోడ్ చూపించి కావాలనే ప్రభుత్వం కపట నాటక మాడుతుందని విమర్శించారు. అన్ని డిపోల్లో ఆర్టీసీ కార్మికుల నిరసనలు కొనసాగుతాయని వివరించారు. సమ్మెపై న్యాయవాదుల ఒపీనియన్ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే చాలా మంది కార్మికులు తమకు ఫోన్‌లు చేసి సమ్మెపై ప్రభుత్వం కావాలనే తొక్కేయ్యాలని చూస్తుందని చెబుతున్నారని వివరించారు. న్యాయపరమైన సలహాలు తీసుకుని సమ్మెకు వెళ్లే పరిస్థితి ఉంటే సమ్మె చేసి తీరుతామన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా కార్మికుల భవిష్యత్తు కోసం అంతా కలిసి పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు.

అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త

అనాథలుగా మారిన ఇద్దరు పిల్లలు

మూసాపేట, ఫిబ్రవరి 11:అనుమానమే పెనుభూతమై ఓ కుటుంబాన్ని బలి తీసుకున్నది. చివరకు ఇద్దరు పిల్లల్ని అనాథలుగా మార్చింది. భార్యకు మరో వ్యక్తితో వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో విచక్షణ కోల్పోయిన భర్త భార్య తలపై బండరాయితో మోది హత్య చేశాడు. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకున్నది. సీఐ రాజేశ్ తెలిపిన ప్రకారం...రహీం నస్రీన్(24)కు రాహీమ్ తో ఆరేండ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మూసాపేట పరిధి హబీబ్ నగర్ లో నివాసము ఉంటున్నారు. రహీం నాంపల్లి కేర్ హాస్పిటల్ లో వార్డ్ బాయిగా పని చేస్తున్నాడు. భార్య మీద అనుమానంతో రాహీం తరచుగా గొడవపడేవాడు. మంగళవారం ఉదయం హబీబ్ నగర్ నుంచి రాజీవ్‌గాంధీనగర్‌కు ఇల్లు షిఫ్ట్ అయ్యారు. మంగళవారం మధ్యాహ్నం భార్యతో గొడవపడ్డాడు. ఈ క్రమంలో రహీం ఉన్మాదిగా మారి భార్య నస్రీన్ తలపై బండరాయితో కొట్టి హత్య చేసి పరారయ్యాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసుకొని నిందితుడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

కాపురాల్లో సోషల్ మీడియా చిచ్చు

ఠాణాలకు చేరుతున్న దంపతుల పంచాయితీలు.. కౌన్సెలింగ్‌తో సద్దుమణిగేవి కొన్ని.. కేసుల వరకు మరికొన్ని..



సిటీబ్యూరో, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): సోషల్‌మీడియా కాపురాలను కూల్చేస్తుండటంతో దంపతులు పోలీస్‌స్టేషన్ల మెట్లెక్కుతున్నారు. సోషల్ మీడియాలో గుర్తుతెలియని వ్యక్తులతో పరిచయాలే కొంప ముంచేస్తున్నాయి. అటు భార్య, ఇటు భర్త ఇద్దరూ ఈ సమస్యలతో ఠాణాల్లో ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ గుర్తుతెలియని వ్యక్తుల పరిచయాలతో అనుమానాలు పెనుభూతమై కొన్ని సందర్భాల్లో ప్రాణాలు సైతం తీస్తున్నాయి. ఇటీవల మహిళా పోలీస్‌స్టేషన్లకు వస్తున్న ఫిర్యాదుల్లో ప్రతి రోజు సోషల్ మీడియా ప్రభావితంతో కాపురాల్లో ఇబ్బందులు పడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మహిళా పోలీస్‌స్టేషన్లలో ఇలాంటి ఫిర్యాదులు వస్తుండటంతో వారికి కౌన్సెలింగ్ నిర్వహించి దంపతుల మధ్య ఉండే అనుమానాలు నివృత్తి చేసుకునేలా చేస్తున్నారు. ఇందుకు మహిళా భద్రత విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. సోషల్‌మీడియా యాప్‌ల గురించి తెలియకున్నా.. వారి ఫోన్లలో యాప్‌లు ఉంటున్నాయి. ఇతరుల సాయంతో వాటిని ఇన్‌స్టాల్ చేసి టైం పాస్ కోసం యాప్‌లలో కొంత సమయం వెచ్చిస్తున్న వారు చాలా మంది ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తవారితో పరిచయాలు ఏర్పడుతున్నాయి. ఆ పరిచయాలు కొన్ని సందర్భాల్లో కృతి మించుతున్న ఘటనలు కూడా ఉంటున్నాయి. ఇలాంటి సమస్యలు ఏదో ఒక వర్గానికి సంబంధించి మాత్రమే కాదు.. చదువు కాని వారి నుంచి ప్రొఫెషనల్ చదువులు చదివిన దంపతుల్లోనూ ఈ సమస్యలు వస్తున్నాయి. టెక్నాలజీ పెరిగిందని సంబరపడాలో.. ఈ టెక్నాలజీ కాపురాలను కూల్చుతుందని బాధపడాలో అర్థం కాని పరిస్థితుల్లో బాధితుల బంధువులు ఆందోళనలో ఉంటున్నారు.

ఇలాంటి ఘటనలు..

- సోషల్‌మీడియాలో కొత్తవారితో పరిచయాలు ఏర్పడుతుండటంతో వారితో దోస్తీ చేస్తున్నవారు ఉంటున్నారు. ఈలాంటి వారిలో కొందరు స్నేహంగా ఉంటుండగా.. మరికొందరు మరో అడుగు ముందుకేసి వివాహేతర సంబంధాలు పెట్టుకుంటున్న వారు సైతం ఉంటున్నారు. వీటితో పాటు ఈ పరిచయాలు ఆర్థిక లావాదేవీల వైపు కూడా వెళ్తూ ఆ తరువాత ఒకరినొకరు మోసం చేసుకునే స్థాయిలో ఉంటున్నాయి.
- వీడియోలు అప్‌లోడ్ చేసే వాళ్లు.. తమ వీడియోలకు లైక్‌లు చేస్తూ కామెంట్లతో ఫ్యాన్స్‌గా మారుతున్నారు. ఆ తరువాత ఒకరికొకరు మాట్లాడుకుంటూ.. స్నేహాన్ని పెంచుకుంటున్నారు. ఇలాంటి స్నేహాలు కొన్ని సందర్భాల్లో మితి మీరుతూ వివాహేతర సంబంధాలు, ఆర్థిక పరమైన లావాదేవీలతో ముడిపడి చివరకు గొడవలకు దారితీస్తున్నాయి.
- భార్యా భర్తల మధ్య సోషల్‌మీడియాతో ఏర్పడుతున్న అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు ఒకరికి తెలియకుండా మరొకరు ఆయా యాప్‌లలో హిస్టరీని తీసి సాక్ష్యాలను సేకరిస్తున్నారు. ఇలాంటి సాక్ష్యాలతో ఒకరిపై మరకొరు అనుమానాలు వ్యక్తం చేసుకుంటూ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేస్తున్నారు.
- సోషల్‌మీడియా ద్వారా కాపురాలలో ఏర్పడుతున్న వివాదాలలో చాలా వరకు అపోహలతోనే కూడుకున్నవిగా ఉంటున్నాయని పోలీసులు భావిస్తున్నారు. కొత్తవారితో పరిచయాలు, సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండేవారితో పరిచయాలు పెంచుకోవాలనే ఉద్దేశంతో కొన్ని సందర్భాల్లో దంపతులలో ఎవరో ఒకరు సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉంటున్నారు. ఇది మరొకరికి అనుమానం రేకెత్తిస్తూ గొడవలకు దారితీస్తుంది. ఇలాంటి గొడవలు కౌన్సెలింగ్‌తోనే సద్దుమనుగుతున్నాయి. కౌన్సెలింగ్ తరువాత ఆయా దంపతులలో మార్పు మొదలవుతుందని పోలీసులు పేర్కొంటున్నారు.
- సోషల్‌మీడియాలో ఎక్కువ సమయం కేటాయించవద్దని, కొత్తవారితో పరిచయాలు పెంచుకోవద్దని పోలీసులు సూచిస్తున్నారు. కాపురాలు బాగుండాలంటే సోషల్‌మీడియాకు దూరంగా ఉండటమే మంచిందని కౌన్సెలింగ్‌లలో చెబుతున్నారు.

ప్రణీత్‌రావు బెయిల్ పిటిషన్‌పై వాదనలు పూర్తి

13న పీపీ వాదనలకు వాయిదా

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఫిబ్రవరి 11(నమస్తే తెలంగాణ) : ఫోన్ల ట్యాపింగ్ కేసులో రిమాండ్ ఖైదీగా చంచల్‌గూడ జైలులో కొనసాగుతున్న దుగ్యాల ప్రణీత్ రావు రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై మంగళవారం ఆయన తరపున న్యాయవాది ఉమామహేశ్వరరావు 1వ అదనపు జిల్లా కోర్టులో వాదనలు పూర్తి చేశారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి గైర్హాజరు కావడంతో పీపీ వాదనల కోసం విచారణను ఈ నెల 13వ తేదీకి వాయిదా వేస్తూ జడ్జీ రమాకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రణీత్‌రావు ఒక్కరే జైలులో ఉన్నారని, ఈ కేసులో ఉన్న భుజంగరావును ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా మధ్యంతర బెయిల్‌ను ఇదే కోర్టు మంజూరు చేసిందని గుర్తుచేశారు. మధ్యంతర బెయిల్ గడువును పెంచుతూ ఆదేశాలు జారీ చేసిందని, చివరగా మధ్యంతర బెయిల్ గడువును పెంచాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరించడంతో నిందితుడు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. హైకోర్టు సైతం గడువును పెంచుతూ వచ్చిందని, అనంతరం రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు తీర్పు వెల్లడించిందన్నారు. హైకోర్టుకు దాఖలు చేసిన కౌంటర్లో విచారణ పూర్తి కాలేదని అధికారులు పేర్కొన్నప్పటికీ పీపీ వాదనల్ని హైకోర్టు తోసిపుచ్చిందన్నారు. 90 రోజులు రిమాండ్ ఖైదీగా పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రణీత్‌రావు తరపున 167 సీర్పీసీ కింద దాఖలు చేసిన మ్యాండేటరీ (తప్పనిసరిగా) బెయిల్‌ను 14వ అదనపు చీఫ్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు కొట్టివేసిందన్నారు. విచారణ కొనసాగిస్తున్నామనే కారణం తెలుపుతూ 90రోజుల్లోపే చార్జీషీట్ దాఖలు చేయడంతో బెయిల్ మంజూరుకు అడ్డంకిగా మారిందన్నారు. తప్పులను సవరించి చార్జీషీట్ దాఖలు చేయాలని కోర్టు రిటర్న్ చేసిన సమయంలో మాండేటరీ బెయిల్ మంజూరు చేయాలని నిందితుడి తరపున బెయిల్ దాఖలు చేయగా, అదే రోజు చార్జీషీట్‌ను తిరిగి కోర్టుకు దాఖలు చేసిందనే కారణంతో కోర్టు బెయిల్ పిటీషన్‌ను కొట్టివేసిందన్నారు. తిరుపతన్నకు సుప్రీంకోర్టు, రాధాకిషన్‌రావుకు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిందని తెలిపారు. 11నెలలు పూర్తి చేసుకుని చంచల్‌గూడా జైలులో రిమాండ్‌ఖైదీగా ఉన్న ప్రణీత్‌రావుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయాలని, విచారణ కొనసాగింపు చర్యల్లో భాగంలో పోలీసులు ఎలాంటి ఆధారాల్ని కోర్టుకు దాఖలు చేయలేదన్నారు. కౌంటర్‌లో పేర్కొన్నట్టుగా విచారణ పెండింగ్‌లో ఉందన్న విషయం అవాస్తవం అన్నారు.

హత్య చేసింది తోటి కార్మికుడే..

పోలీసుల విచారణలో వెల్లడి

మేడ్చల్, ఫిబ్రవరి 11:తోటి కార్మికుడే హత్య చేశాడు.. పోలీసులు తెలిపిన ప్రకారం.. వివరాలిలా ఉన్నాయి. మేడ్చల్ పట్టణంలోని కిష్టాపూర్ రోడ్డులోని జమున వెంచర్ ప్లాట్ నంబరు – 33లోని ఉన్న సిమెంట్ ఇటుకల తయారీ షెడ్ వద్ద పని చేస్తున్న కన్నా(40) ఈ నెల 8వ తేదీన అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే అతడి ఎడమ చెవికి ముందు, వెనుక భాగంలో బలమైన రక్త గాయాలు, ఛాతీ, ఇతర శరీర భాగాలు గోళ్లతో రక్కిన గాయాలు ఉండటంతో పోలీసులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్టు కేసు నమోదు చేశారు. అంతకు ముందు రోజు ఇటుకల తయారీ షెడ్ యజమాని శ్రీనాథ్ పెళ్లికి హాజరయ్యేందుకు కావలి వెళ్లాడు. అతడి వద్ద మూడు నెలలుగా కన్నాతో పాటు మద్దూరి రాజు(34) పని చేస్తున్నాడు. శ్రీనాథ్ ఊరికి వెళ్లిన రోజున రాత్రి కన్నా, రాజు అక్కడే ఉన్నారు. కన్నా మృతి చెందటంతో రాజును అదుపులోకి తీసుకొని విచారించారు. పోలీసుల విచారణలో కన్నాను తానే చంపినట్టు ఒప్పుకున్నాడు. తనతో కన్నా నిర్లక్ష్యంగా మాట్లాడేవాడని, ఎప్పుడు ఆధిపత్యం చెలాయించే వాడని, దీంతో గట్టిగా దెబ్బ కొట్టడంతో మృతి చెందినట్టు రాజు పోలీసుల విచారణలో వెల్లడించినట్టు సమాచారం. ఈ మేరకు రాజును రిమాండ్‌కు తరలించారు.

విద్యార్థులతో అసభ్య ప్రవర్తన.. ప్రిన్సిపాల్ రిమాండ్

పీర్జాదిగూడ, ఫిబ్రవరి11: విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించిన ఓ పాఠశాల ప్రిన్సిపాల్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం... నగరంలోని నాగోల్‌లో నివాసం ఉంటున్న పొనుగోటి రవీందర్‌రావు (54) బోడుప్పల్ లోని బ్రిలియంట్ టెక్నో హై స్కూల్‌లో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నాడు. అయితే గత కొన్నాళ్ల నుంచి పాఠశాలలోని 9,10వ తరగతి విద్యార్థులను తన రూంలోకి పిలుచుకుని అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలుపడంతో మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ప్రిన్సిపాల్‌ను పాఠశాల వద్ద అదుపులోకి తీసుకున్నారు. సీసీ ఫుటేజ్‌ల ఆధారంగా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని పలు విద్యార్థి సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

దర్శన టికెట్ల వివాదంలో ఎల్లమ్మ దేవాలయ ఉద్యోగి సస్పెన్షన్

అమీర్‌పేట్, ఫిబ్రవరి 11:బల్కంపేట ఎల్లమ్మ దేవాలయంలో ఇటీవల వెలుగు చూసిన అమ్మవారి దర్శన శీఘ్రదర్శన టికెట్ల విక్రయాల్లో వివాదాస్పదంగా మారిన ఉద్యోగిని దేవాలయ ఈవో బి.కృష్ణ సస్పెండ్ చేశారు. జనవరి 12వ తేదీన బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి శీఘ్రదర్శన టికెట్లు కొన్ని రీ ప్రింట్ అయినట్లు వెలుగు చూసిన విషయం విదితమే. ఇది సాఫ్ట్‌వేర్ లోపమా లేక ఉద్యోగి తప్పిదమా అనే విషయంలో వివాదం తమ దృష్టికి వచ్చిన వెంటనే విచారణ ప్రారంభించినట్టు ఈవో తెలిపారు. అయితే తమ వద్ద ఉన్న ప్రాథమిక ఆధారాలు నేపథ్యంలో ఉద్యోగి శ్రీహరిని ఈనెల 4 వ తేదీన సస్పెండ్ చేసినట్టు తెలిపారు. ఇంకా పూర్తి స్థాయి విచారణ కొనసాగుతుందని, దేవాలయంలో అవకతవకలకు పాల్పడేవారు ఎంతటి వారైనా వదిలేది లేదని ఈవో స్పష్టం చేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సిటీ బ్యూరో, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి ఈ వెంకటాచారి అన్నారు. సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా మంగళవారం 'సైబర్ నేరాలు–సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగం' అనే అంశంపై ఎన్ఐసీ అధికారి వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాచారి మాట్లాడుతూ.. జిల్లా ప్రజలు, అధికారులు, సిబ్బంది సైబర్ నేరాలు, ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఐటీ విభాగం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సూపరింటెండెంట్‌లు, ఐటీ ప్రతినిధి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకంపై దాడిని ఖండిస్తున్నాం

నవచేతన పబ్లిషింగ్ హౌస్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ మధుకర్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 11(నమస్తే తెలంగాణ): తిరుపతిలో జరుగుతున్న పుస్తక ప్రదర్శనలో శనివారం విశాలాంధ్ర బుక్‌స్టాల్‌పై హిందుత్వ, మతోన్మాద ముష్కరుల దాడిని నవచేతన పబ్లిషింగ్ హౌస్ ఖండిస్తున్నట్లు పబ్లిషింగ్ హౌస్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఎన్. మధుకర్ చెప్పారు. మంగళవారం ఆయన ఓ ప్రకటనలో విశాలాంధ్ర బుక్‌స్టాల్‌తో పాటు మరో స్టాల్‌పై కూడా దాడి చేసి అక్కడ విక్రయిస్తున్న ఖురాన్ విశ్లేషణ గ్రంథాన్ని చించివేయడం దుర్మార్గమన్నారు. ఇదే విధానం ఇక ముందు ఇలాంటి దాడులు కొనసాగకుండా అటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఇటు తెలంగాణ ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

దత్తత కోసం .. రెండునెలల చిన్నారి కిడ్నాప్..!

భిక్షగత్తె కొడుకును అపహరించిన దుండగులు

కేవలం ఐదు గంటల్లో కేసును ఛేదించిన కాచిగూడ పోలీసులు

ఇద్దరు అరెస్ట్, పరారీలో మరొకరు

బాలుడిని తల్లికి అప్పగిస్తున్న డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్య తదితరులు

సిటీబ్యూరో/కాచిగూడ, ఫిబ్రవరి 11(నమస్తే తెలంగాణ): మూడునెలల బాబు కిడ్నాప్ అయిన ఐదు గంటల్లోపే కాచిగూడ పోలీసులు కేసును ఛేదించారు. ఆ చిన్నారిని సురక్షితంగా తల్లి దగ్గరకు చేర్చడంతో పాటు ఇద్దరిని అరెస్ట్ చేయగా.. మరొకరు పరారీలో ఉన్నారు. మంగళవారం కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన కిడ్నాప్‌కు సంబంధించిన కేసు వివరాలు ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి పీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరించారు. వనపర్తి ప్రాంతానికి చెందిన రవి, వరలక్ష్మి దంపతులు వృత్తిరీత్యా భిక్షాటన చేస్తూ ఉప్పుగూడలో నివాసముంటున్నారు. గౌలిగూడ ప్రాంతానికి చెందిన బోగ నర్సింగరాజు అనే వ్యక్తి పంజాగుట్టలోని ఓ హాస్పిటల్‌లో ఎక్స్‌రే టెక్నిషియన్‌గా పనిచేస్తున్నాడు. ఎవరికైనా పిల్లలు లేని వారికి చిన్నపిల్లలు కావాలంటే తనను సంప్రదించాలంటూ తన బంధువులైన కార్వాన్ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి రాఘవేందర్, ఉమాదేవిలకు నర్సింగరాజు చెప్పాడు. దీంతో ఉమాదేవి తనతో పాటు క్లాత్‌స్టోర్స్‌లో పనిచేసే సంధ్యారాణికి పిల్లలు లేకపోవడంతో ఆమెకు ఈ విషయం చెప్పింది. తనకు పిల్లాడు కావాలని చెప్పడంతో రాఘవేందర్ నర్సింగరాజు దగ్గరికి తీసుకెళ్లి అడగగా.. ఒక పిల్లాడు ఉన్నాడని, అతడిని తల్లిదండ్రులు దత్తత ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పడంతో ఆమె ఆ పిల్లాడిని తీసుకోవడానికి ఒప్పుకున్నది. ఇందుకోసం తమకు 1.5లక్షలు ఇవ్వాలని నర్సింగరాజు చెప్పగా 6 నెలల కిందట సంధ్యారాణి రూ.లక్ష ఇచ్చింది. ఆ తర్వాత పిల్లల కోసం నర్సింగరావు వెతుకుతుండగా.. సోమవారం మధ్యాహ్నం కాచిగూడ క్రాస్‌రోడ్స్ వద్ద చాదర్‌ఘాట్ ఫుట్‌పాత్‌పై వరలక్ష్మి అనే మహిళ చిన్నపిల్లాడితో భిక్షాటన చేస్తూ కనిపించింది.ఆమెను మాటల్లో పెట్టి ఆమె కొడుకుకు బట్టలిప్పిస్తానని చెప్పి వారిద్దరిని డిమార్ట్‌కు తీసుకెళ్లిన నర్సింగరాజు అక్కడ వరలక్ష్మి డ్రెస్ చూస్తుండగానే ఆమె కొడుకును తీసుకొని పారిపోయి లాల్‌దర్వాజలో ఉన్న సంధ్యారాణికి ఇచ్చాడు. ఆ సమయంలో సంధ్యారాణి నర్సింగరాజుకు తమ ఒప్పందం ప్రకారం ముప్పైవేలు ఇచ్చి మరో రూ.20వేలు రెండురోజుల్లో ఇస్తానని చెప్పింది. తన కొడుకును ఎత్తుకెళ్లారంటూ వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాచిగూడ పోలీసులు రెండు బృందాలను ఏర్పాటు చేసి డిమార్ట్ నుంచి సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడి కదలికలను గమనించి నర్సింగరాజును గౌలిగూడలో అరెస్ట్ చేశారు. ఆ తర్వాత సంధ్యారాణి దగ్గర నుంచి చిన్నారిని తీసుకొని అతడి తల్లి వరలక్ష్మికి అప్పగించారు. నర్సింగ్ రాజ్, రఘువేందర్‌ను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని, ఉమాదేవి పరారీలో ఉన్నట్లుగా పోలీసులు తెలిపారు.సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామిలతో పాటు అడిషనల్ డీసీపీ నర్సయ్య, కాచిగూడ ఏసీపీ రఘుల పాల్గొనగా.. కేసును కేవలం ఐదుగంటల్లో ఛేదించిన కాచిగూడ సీఐ చంద్రకుమార్, ఎస్ ఐలు సుభాష్, రవికుమార్, క్రైం పోలీసులు శివ, శ్రీకాంత్, అర్జున్, అశోక్‌లతో బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించి రివార్డులు అందజేశారు.

ఐదో అంతస్తు పైనుంచి పడి కూలీ మృతి

దుండిగల్, ఫిబ్రవరి 11: వాటర్ ట్యాంక్ ను క్లీన్ చేస్తూ ఐదవ అంతస్తు పైనుంచి కిందపడి కూలీ మృతి చెందిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. ఏపీలోని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం, ఉత్తర కంచి గ్రామానికి చెందిన ఉంగరాల సూరిబాబు(65), లచ్చమ్మ దంపతులు తమ కొడుకు, కూతురుతో కలిసి గత కొంతకాలం కిందట నగరానికి వలస వచ్చి నగర శివారు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతినగర్ పరిధిలో పలు అపార్ట్ మెంట్ వద్ద వాచ్‌మన్ గా పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారు. కొడుకు, కూతురు పెండ్లీలు కావడంతో వేర్వేరుగా ఉంటున్నారు. రెండు మూడు నెలలుగా ఖాళీగా ఉన్న సూరిబాబు మూడు రోజుల నుంచి ప్రగతినగర్ నుంచి నిజాంపేట రాజీవ్ కల్పక వెళ్లే దారిలో ఉన్న సాయిలక్ష్మి అపార్ట్మెంట్ కు చెందిన వాటర్ ట్యాంక్ క్లీనింగ్ పనులు చేస్తున్నాడు. మంగళవారం సైతం ఐదవ అంతస్తు పైన క్లీనింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు సూరిబాబు కాలుజారి కింద పడి తీవ్రగాయాలతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ వైద్యశాలకు తరలించారు. దుండిగల్, ఫిబ్రవరి 11: వాటర్ ట్యాంక్ ను క్లీన్ చేస్తూ ఐదవ అంతస్తు నుంచి కిందపడి కూలి మృతి చెందిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది... పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏపీలోని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం, ఉత్తర కంచి గ్రామానికి చెందిన ఉంగరాల సూరిబాబు, లచ్చమ్మ దంపతులు తమ కొడుకు కూతురుతో కలిసి గత కొంతకాలం క్రితం నగరానికి వలస వచ్చి నగర శివారు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతి నగర్ పరిధిలో పలు అపార్ట్మెంట్ల వద్ద వాచ్మెన్ గా పని చేస్తూ ఉపాధి పొందుతున్నారు. సూరిబాబు మూడు రోజుల నుంచి ప్రగతి నగర్ నుంచి నిజాంపేట రాజీవ్ కల్పక వెళ్లే దారిలో ఉన్న సాయి లక్ష్మీ అపార్ట్మెంట్ కు చెందిన వాటర్ ట్యాంక్ క్లీనింగ్ పనులు చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం సైతం ఐదవఅంతస్తు పైన క్లీనింగ్‌పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు సూరిబాబు కాలుజారి కింద పడ్డాడు. తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. భవన యజమాని నిర్లక్ష్యం కారణంగానే స్థానికులు, పోలీసులు పేర్కొంటున్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు. శవాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ వైద్యశాలకు తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★KS పెస్ట్ కంట్రోల్ టేర్మిట్:10 సం॥ల గ్యారెంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8074500886. NT-327477

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మెడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

★సుశీల్ ఫౌండేషన్ ఓల్డేజ్ హోం: ఇంటి వాతావరణం, శాకాహార భోజనం, వ్యక్తిగత శ్రద్ధ, డాక్టర్, నర్స్, ఆయా, అటెండర్ సౌకర్యం. మియాపూర్, Hyd. 9030008981. NT-339216

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: శివ భక్తులందరికీ శివోహం శాస్త్రి ది బెస్ట్ ఆఫర్: కేదార్‌నాథ్, బదరీనాథ్‌తో కలిపి 10 జ్యోతిర్లింగాల యాత్ర 23 ఏప్రియల్ నుండి 21 రోజులు, 3Ac రైలు, Ac వాహనం, భోజన వసతులతో రూ. 55,000/- @ 9676637578. NT-329201

MULTIPLE EARNINGS

★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. NT-327481

LEASE / RENT

★5 Floors Building Ladies Hostel sutbel @ Gowrishankar Colony, Rd.No. 10, Banjara Hills, Street No. 3, Hyd. 8142237799, 9701806246. NT-326650

EDUCATION

★తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా 10th,